విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 27, జూలై 2023

భారీ వర్షాలతో రహదారులన్నీ జలమయం

విశాలాంధ్ర – నంద్యాల : జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో నంద్యాల పట్టణ కేంద్రం జలమయమైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో నంద్యాల ప్రాంతంలోని మురికి కాలువలు పొంగి పొర్లుతున్నాయి. మునిసిపల్ అధికారుల ముందు చూపుతో వర్షాకాలం రాకమునుపే కాలువలలో పూడిక తీయడం వల్ల వర్షపు నీరు కొంతైనా కాలువలలో పోతుంది. ఇంత భారీ వర్షాలు పడుతున్నా గతంలో సలీంనగర్, మున్సిపల్ కార్యాలయం, సంజీవనగర్, శ్రీనివాస్ సెంటర్ తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మురికి నీళ్లు రోడ్డుపై చేరేవి. మున్సిపల్ కమిషనర్ రవిచంద్రరెడ్డి ముందుచూపుతో వర్షాకాలం రాకముందే కాలువల్లోని పూడికను పెద్ద ఎత్తున తీసివేయడం జరిగింది. దీంతో పలు కాలనీలో, పలు రహదారల్లో భారీ వర్షాలు పడినా మురికి నీరు నిలువ లేకుండా ప్రజలకు అసౌకర్యం లేకుండా చేశారు. గతంలో కొద్దిపాటి వర్షానికే మురికినీరు రోడ్డుపై ప్రవహించి వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసేది, అయితే కమిషనర్ ముందుచూపు వల్ల పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పూడికలు తీయడం వల్ల ఇంత భారీ వర్షం కురిసినా కేవలం అక్కడక్కడ మాత్రమే వర్షం నీరు రోడ్లపై పొంగి ప్రవహిస్తుంది. వీటిని కూడా అరికట్టి మురికి నీరు రోడ్లపై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

మండల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర – బేతంచెర్ల రూరల్ : మండలంలోని ఆయా గ్రామాల సచివాలయాలతో పాటు అన్ని గ్రామాలకు రహదారులను ఏర్పాటు చేయడం జరుగుతుందని,బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంగన్న, ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశంలో వారు ప్రసంగించారు. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ఆరోగ్యశాఖకు సంబంధించిన అధికారి అసంబేగ్ మాట్లాడుతూ,రాష్ట్ర ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి మండలానికి ఒక 108 వాహనం సౌకర్యం కల్పించింది. తహసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి,వైస్ ఎంపీపీ రంగస్వామి, ఎంపీటీసీమునేశ్వర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కాలువలను శుభ్రం చేయండి

విశాలాంధ్ర – బనగానపల్లె : పట్టణంలో ఓల్డ్ పెట్రోల్ బంక్ సర్కిల్ నందు పగలు, రాత్రి రద్దీగా ఉండే చోటేనే మురికి కాలువల మురుగు తొలగించడం లేదని నంద్యాల జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగ్ రాముడు పేర్కొన్నారు. దీంతో కాలువలో ప్లాస్టిక్ కవర్స్ , బాటిల్స్ ,చెత్తాచెదారం అడ్డుపడడంతో, బుధవారం చిన్నపాటి వర్షానికి పెట్రోల్ బంక్కి కూడలిలోని పూల దుకాణంలోకి, పెట్రోల్‌బంకులోనికివర్షపునీరు నిలవడంతో పెట్రోల్ బంకు వారు, పూల అంగడి వారు నాలుగ డుగుల లోతులో ఉన్న మురికి కాలువలు దిగి వారే క్లీన్ చేసుకోవడం చాలా దారుణం అన్నారు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు నెలకు ఒకసారైనా మురుగు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రఫీ ,సలీం, ఇబ్రహీం,సురేంద్రబాబు, ఖాదర్ భాష పాల్గొన్నారు.

పంటలకు ప్రాణం పోస్తున్న వర్షం

విశాలాంధ్ర – ఉయ్యాలవాడ: మండలంలో తుఫాన్ ప్రభావంతో వారం రోజులుగా ఒక మోస్తారు వర్షం కురుస్తోంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వరుణుడు మొహం చాటు వేయడంతో రైతులు సాగుపై అయోమయంలో పడ్డారు. ప్రస్తుతం తుఫాను వల్ల కురుస్తున్న వర్షాలు ఊరట కలిగిస్తుండడంతో రైతుల ముఖాల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. జూన్ నెలలో సాధారణ వర్షపాతం 63 ఎంఎం కాగా 67.8 ఎంఎం వర్షపాతం నమోదయింది. జూలై నెలలో 117 ఎంఎం వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 64 ఎంఎం వర్షం మాత్రమే నమోదైంది. బోదెమ్మనూరు, ఇంజేడు, హరివరం, కాకరవాడ, ఉయ్యాలవాడ, తదితర గ్రామాల్లో కొందరు రైతులు మినుము, మొక్కజొన్న, పత్తి వంటి వర్షాధార పంటలు సాగు చేశారు. సాగు చేసిన పంటలు ఎండు దశకు చేరుతుండడంతో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షం పంటలకు ఊపిరి పోసింది. పంటలు సాగు చేయని రైతులు భూమి పదునయితే పంటలు సాగు చేసేందుకు ఎదురు చూస్తున్నారు.

అవకతవకతలపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించాలి

విశాలాంధ్ర – నంద్యాల : పట్టణంలోని పద్మావతి నగర్ సొసైటీలో జరుగుతున్న అవకతవకలపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి సొసైటీ నిజమైన సభ్యులకు, బాధితులకు అండగా వారికి న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబాఫక్రుద్దీన్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మావతినగర్ సొసైటీ 1970లో 64 ఎకరాలలో కొంతమంది సభ్యులతో ఏర్పడిందని, అప్పట్లో ఆ స్థలాలలో ఇల్లు నిర్మించుకోవాలంటే దొంగల భయంతో వేసుకోలేదని, అనంతరం సలీంనగర్ చుట్టుపక్కల ప్రాంతాలన్నీ అభివృద్ధి చెందడంతో ఆ స్థలాల రేట్లు పెరగడం వల్ల సొసైటీలోని కొంతమంది సభ్యులు ఆ స్థలాలపై కన్నుకుట్టి సభ్యులను తారుమారు చేసి ఎక్కువ రేట్లకు అమ్ముకోవడం దుర్మార్గమన్నారు. నంద్యాల జిల్లా అయిన తర్వాత పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆయా అధికార పార్టీ నాయకులు భూములను కబ్జాలు చేయడం, తన పేర రిజిస్టర్ చేసుకోవడం జరుగుతుందని, పద్మావతినగర్ లోని కేసీ కెనాల్ పోరంబోకు భూములు కూడా ఆయా స్థలాల్లో ఉన్న యజమానులు కబ్జాలు చేసుకున్నారని, గత కొన్ని నెలల కిందట సీపీఐ ఆధ్వర్యంలో కెసి కెనాల్ పోరంబోకు భూములలో ఎర్రజెండాలు పాతి భూపోరాటం నిర్వహించి పేదలు ఆధీనంలో గుడిసెలు వేయడం జరిగిందన్నారు. కొంతమంది కేసీ కెనాల్ పోరంబోకు భూములలో పట్టాలు తెచ్చుకొని అమ్ముకుంటున్నారని, కావున జిల్లా కలెక్టర్ పద్మావతినగర్ లో ఉన్న భూములపై సమగ్ర విచారణ జరిపించి పద్మావతి నగర్, కెసి కెనాల్ పోరంబోకు భూములలో నివాసం ఏర్పాటు చేసుకున్న వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు.

ప్రిజం భూముల వ్యవహారంపై సీపీఐ బృందం రాక

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : రాంకో కొనుగోలు చేస్తున్న ప్రిజం భూముల వ్యవహారంపై పరిశీలనకు సీపీఐ, ఏఐటీయూసీ బృందాలు గురువారం వస్తున్నట్లు మండల సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు సూర్యనారాయణ,రామకృష్ణలు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ పరిశ్రమ ఏర్పాటు చేస్తామంటేనే 15 సంవత్సరాల కిందట కలువటాల ,కోటపాడు గ్రామాలకు చెందిన రైతులు ప్రిజం యజమాన్యానికి భూములు ఇచ్చారని తెలిపారు. కానీ ప్రిజం వారు బాధిత రైతులకు తెలియకుండానే రాంకో యజమాన్యానికి భూములు విక్రయిస్తుండడం దారుణమన్నారు. ప్రిజం అమ్ముతున్న భూములను పరిశీలించి బాధిత రైతు కుటుంబాలకు అండగా ఉండేందుకు సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు వస్తున్నారని, ఇరు గ్రామాల బాధిత రైతులు తరలిరావాలని కోరారు.

వర్షపు నీరు నిలువ ప్రాంతాలను పరిశీలించిన చైర్మన్

విశాలాంధ్ర – నందికొట్కూరు : నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు హాస్పిటల్ రోడ్డులో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆ ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా వర్షపు నీరు నిలువ ఉండడంతో బుధవారం వార్డు కౌన్సిలర్ మానపాడు అశోక్ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డికి విషయం తెలియజేయడంతో చైర్మన్ సుధాకర్‌రెడ్డి,కమిషనర్‌కిషోర్ వెంటనే స్పందించి వార్డులో పర్యటించి ప్రజలకు ఏ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని వార్డులో రోడ్లకు ఇరువైపులా నీరు నిలువ లేకుండా చూడాలని అప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

విశాలాంధ్ర – ఆత్మకూరు రూరల్ : మే 29న కొత్తపల్లి గ్రామానికి చెందిన భారతి అనే మహిళకు డాక్టర్ అనంత యాదవ్ నిర్లక్ష్యంగా సిజేరియన్ ఆపరేషన్ చేసి బిడ్డ చేతులు విరగొట్టిన సంఘటనపై ఎన్ని ఆందోళన చేసినా జిల్లా వైద్యాధికారులు హాస్పిటల్ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి నిరసనగా సోమవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్టు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాసులు ప్రకటించారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అశ్విని హాస్పిటల్ యాజమాన్యం దగ్గర అవినీతికి పాల్పడి నిర్లక్ష్యంగా సిజేరియన్ ఆపరేషన్ చేసిన హాస్పిటల్ యజమాని రక్షించేందుకు తప్పుడు రిపోర్టులు ఇచ్చారని ఆయన విమర్శించారు .పోలీసులు కూడా డాక్టర్ అనంత యాదవ పై ఇంతవరకు కేసు నమోదు చేసి అరెస్టు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. హాస్పిటల్ మూసివేసి ఆరోగ్య శ్రీ పథకాన్ని అశ్విని హాస్పిటల్ కు వర్తించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డిఎలాంటి చర్యలకు ఆదేశించకపోవడం శోచనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల కార్యదర్శి కె వెంకట శివుడు, ఏఐటీయూసీ నాయకులు లల్లు ,ముద్దు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : పట్టణంలోని పాలసాగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 29వ తేదీన ప్రపంచ పులుల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా అటవీ శాఖ అధికారి ఆదేశాల మేరకు, రుద్రవరం అటవీ క్షేత్రాధికారి ఉత్తర్వుల మేరకు పులులు వాటి ప్రాముఖ్యత గురించి పోటీలు నిర్వహించడం తోపాటు పర్యావరణం కాపాడుటలో పులుల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు నూతల సెక్షన్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నూతల సెక్షన్ సిబ్బంది శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, నాగేంద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీధర్, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి
రాష్ట్ర ముఖ్యమంత్రి
శిల్పా చక్రపాణి రెడ్డి
శాసన సభ్యులు, శ్రీశైలం నియోజకవర్గం
ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా వాస్తవికతకు
అద్దం పట్టే విధంగావార్తలను ప్రచురిస్తూ
మెరుగైన సమాజం కోసం కృషి చేస్తున్న విశాలాంధ్ర
దినపత్రిక 71 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మహెబూబ్ భాష
కృషి పండ్ల తోట రైతు సేవ సంఘం అధ్యక్షుడు
రైతు భరోసా కేంద్రం చైర్మన్ బైరాపురం

గాలిలో దీపంలా కార్మికుల ప్రాణాలు?

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : సిమెంట్ పరిశ్రమలలో పనిచేసే కార్మికుల భద్రత గాలిలో దీపంలా తయారైంది. యాజమాన్యాలు కార్మికుల భద్రత కోసం కనీస చర్యలు చేపటకపోవడంతో ఎప్పుడు ఏ కార్మికుడు అస్వస్థకు గురవుతాడు,ఎప్పుడు ఊపిరి ఆగుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది. కార్మికుల హక్కుల ఉల్లంఘన ఘటనలు యదేచ్ఛగా జరుగుతున్న ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నయి. విషవాయువులు ఉన్నచోట, ప్రమాదకరమైన స్థలాలలో పనిచేస్తున్న కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు లేకపోవడంతో గమనర్హం. పరిశ్రమ లోపల ఏమి జరుగుతుందో బయటి ప్రపంచానికి కూడా తెలియడం లేదు. కార్మిక సంఘాల ఏర్పాటుకు యాజమాన్యాలు గొంతు నొక్కేయడంతో కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే వారే కరువయ్యారు. నంద్యాల అనంతపురం జిల్లా సరిహద్దుల్లోని అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలో ఇటీవల చోటు చేసుకుంటున్న వలు ఘటనలు కార్మికుల భద్రతను వేలెత్తి చూపుతున్నాయి. ప్రమాదకర స్థలాలలో పనిచేస్తున్న కార్మికుల రక్షణకు కనీస చర్యలు చేపట్టడం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. 20రోజుల కిందట సిమెంట్‌లో కలిపే కెమికల్ పౌడర్ పంపిచోట కార్మికుడు అస్వస్థకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కెమికల్ వాయువును పీల్చిన కార్మికుడు కోమాలోకి వెళ్లి మృతి చెందగా, గుండెపోటుకు గురై మృతి చెందినట్లు యజమాన్యం చెబుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మృతి చెందిన కార్మికుడు గుండె సంబంధించిన వ్యాధులతో రెండు సంవత్సరాలు నుండి బాధపడుతున్నట్లుచెబుతున్నారు. నాలుగు రోజుల కిందట మరో కార్మికుడు విషవాయువులను పిలిచి అస్వస్థకు గురి కావడ ంతో యాజమాన్యం గుట్టుగాఅనంతపురంఆసుపత్రికితరలించిచికిత్స చేయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఆ కార్మికుడు పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. పనిచేస్తు తీవ్రంగా గాయపడి బెంగళూరులోచికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందా దు. బాధిత కుటుంబాన్ని యాజమాన్యం ఆదుకోకపోగా ఎంత వేధించిందో ప్రపంచానికి తెలుసు. పరిశ్రమలోపలుఘటనలుచోటుచేసుకుంటున్నఅధికారులునోరుమెదపకపోవడ గమనర్హం.

రసాయనిక ఎరువులు వద్దు...సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం లాభసాటి
ప్రజలకు వారధిగా వాస్తవికతకు అద్దం పట్టే విధంగావార్తలను ప్రచురిస్తూ
మెరుగైన సమాజం కోసం 7దశాబ్దాలుగా కృషి చేస్తున్న విశాలాంధ్ర
దినపత్రిక 71 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బి.ఆంజనేయులు గారు
ఏ.డి.ఏ. ఆత్మకూరు
డి.విష్ణువర్ధన్ రెడ్డి గారు
మండలవ్యవసాయాధికారి ఆత్మకూరు

వర్షాలకు దెబ్బతిన్న పంటలను నమోదు చేయాలి

విశాలాంధ్ర – వెలుగోడు : వెలుగోడు మండలం మోత్కూరు గ్రామంలోని మొక్కజొన్న పొలాలను బుధవారం వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పరిశీలించారు. రైతులకు అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏ.ఓ రైతులకు అవగాహన కల్పించారు. వెలుగోడు మండలంలోని రైతులు మూడు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు వివరాలను రైతు భరోసా కేంద్రం వద్ద నమోదు చేసుకోవాలని కోరారు. వెలుగోడు మండలంలో జూలై మాసానికి సాధారణ వర్షపాతం 170 మి.మీ. ఉండగా , ఇప్పటికే 198మి.మీ వర్షపాతం నమోదైనది, వెలుగోడు మండలంలో మొక్కజొన్న పంట 250 హెక్టార్లు,సోయాభిన్ 73 హెక్టార్లు సాగైనది, ప్రస్తుతం మొక్కజొన్న 20 రోజుల నుంచి కండె గట్టిపడే దశలో ఉందన్నారు.

శుభాకాంక్షలు

నైతిక విలువలే ప్రాతిపదికగా ప్రభుత్వానికి,
ప్రజలకు వారధిగా వాస్తవికతకు అద్దం పట్టే విధంగా
వార్తలను ప్రచురిస్తూ మెరుగైన సమాజం కోసం
7దశాబ్దాలుగా కృషి చేస్తున్న విశాలాంధ్ర
దినపత్రిక 71 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కె.శ్రీనివాసులు
సి.పి.ఐ తాలుకా కార్యదర్శి
ఆత్మకూరు నియోజకవర్గం, నంద్యాల జిల్లా

ప్రజలకు వారధిగా వాస్తవికతకు అద్దం పట్టే విధంగా వార్తలను ప్రచురిస్తూ
మెరుగైన సమాజం కోసం 7దశాబ్దాలుగా కృషి చేస్తున్న విశాలాంధ్ర
దినపత్రిక 71 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అడ్మిషన్లు ప్రారంభమైనవి
1. ఎలక్ట్రీషియన్
2. సివిల్
3. డిజిల్ మెకానిక్
శ్రీరాజరాజేశ్వరి ఐ.టి.ఐ కాలేజ్
రిలయన్స్ పెట్రోల్ బంకు ఎదురుగా
ఆత్మకూరు, నంద్యాల జిల్లా
పోన్ : 88869 97744, 88869 97752



శిల్పా చక్రపాణి రెడ్డి
శాసన సభ్యులు, శ్రీశైలం నియోజకవర్గం
ప్రజలకు వారధిగా వాస్తవికతకు అద్దం పట్టే విధంగా
వార్తలను ప్రచురిస్తూ మెరుగైన సమాజం కోసం
7దశాబ్దాలుగా కృషి చేస్తున్న విశాలాంధ్ర
దినపత్రిక 71 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

షేక్ నూర్ మహమ్మద్(లాలు)
11 వ వార్డు మాజీ మున్సిపల్‌కౌన్సిలర్
ఆత్మకూరు, నంద్యాల జిల్లా

ప్రజలకు వారధిగా వాస్తవికతకు అద్దం పట్టే విధంగా వార్తలను ప్రచురిస్తూ
మెరుగైన సమాజం కోసం 7దశాబ్దాలుగా కృషి చేస్తున్న విశాలాంధ్ర
దినపత్రిక 71 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అడ్మిషన్లు ప్రారంభమైనవి
25 సంవత్సరాల అనుభవం కలిగిన లెక్చరర్స్ విద్యాబోధన
1.B.sc mpc
2.B.sc BZC
3.B.com
4.B.A(Adv.Tulugu)
S.N.R. డిగ్రీ కాలేజ్
కరివేన, ఆత్మకూరు, నంద్యాల జిల్లా
పోన్ : 98491 85735

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 27, జూలై 2023

అధ్వానం రహదారి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : ఎమ్మిగనూరు నుంచి మాలపల్లి వైపు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. ముఖ్యంగా ఎమ్మిగనూరు నుంచి జాలవడి గ్రామం వరకు అడుగుకో గుంత అన్న చందంగా రహదారి మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతలు తప్పించబోయి వాహనదారులు ప్రమాదలకు గురవుతున్నారు. రహదారి బాగు చేయాలని వాహన దారులు, ప్రజలు ఆందోళనలు చేసిన అటు పాలకులు గాని, ఇటు అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

90మంది విద్యార్థులు గాను ఒక్క ఉపాధ్యాయుడు లేకపోవడం సిగ్గు చేటు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : మండలంలోని గార్లదిన్నె గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థులు చదువులు ఎలా చదువుకుంటారని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు, ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక గార్లదిన్నె గ్రామంలో పాఠశాల ముందు విద్యార్థిని,విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ నాడు - నేడు పథకం ద్వారా ప్రభుత్వం పాఠశాలలను కార్పొరేట్ దీటుగా అభివృద్ధి చేస్తానని ఎన్నో గొప్పలు చెప్తున్నా వ్యక్తి ఈ రోజు విద్యార్థులు చదువుటకు గదులు లేక పాఠశాల వరండాల్లో చదువే పరిస్థితి ఉందన్నారు. ఆ పాఠశాలకు వంట గది లేక తరగతి గదిలో వంట చేసే దుస్థితి ఉందన్నారు. అదేవిదంగా పాఠశాలలో 90మంది విద్యార్థులు గాను ఒక్క ఉపాధ్యాయుడు లేకపోవడంసిగ్గుచేటన్నారు. అలాగే ఉపాధ్యాయులు,తరగతి గదులు లేక విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపేసారని వారు అన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థులకు సరిపడ ఉపాధ్యాయులను,తరగతి గది ఏర్పాటు చేయాలి లేనిపక్షం లో విద్యార్థులతో కలిసి ఎంఆర్ఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి తాలూకా కార్యదర్శి తిమ్మాగురుడు,రవి, చిన్న, మహేష్, బాషా, తదితరులు పాల్గొన్నారు

కరాటే పోటీలకు నారాయణ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలోని మాధవ నగర్ నారాయణ పాఠశాల 6వ తరగతి విద్యార్థి విశ్వేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ కరాటే పోటీలకు ఎంపికయ్యారనీ నారాయణ స్కూల్స్ ఏజీఎం రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం పాటశాలలో ప్రిన్సిపాల్ మహ్మద్ అల్తఫ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విద్యార్థి విశ్వేష్ ను ఏజీఎం అభినందించారు. ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి శారీరక దృఢత్వం ముఖ్యమని అన్నారు. ఇటీవల వైజాక్ లో అండర్ 10 విభాగంలో మూడవ ఏపీ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ -2023 అధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో విశ్వేష్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించారన్నారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో జిల్లా స్థాయిలో బంగారు పతకం సాధించగా , వరుసగా రాష్ట్రస్థాయి లో సైతం బంగారు పతకం సాధించి, వచ్చే నెలలో చండిగర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఆర్ ఐ దుర్గాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

విశాలాంధ్ర - చిప్పగిరి : మండల పరిధిలోని ఆయా గ్రామాల నందు బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా సమగ్ర సంచాలకులు, చిప్పగిరి మండలం ప్రత్యేక అధికారి వేణుగోపాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరి మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి కొండయ్య ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు మండల ప్రత్యేక అధికారి వేణు గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. బడి బయట పిల్లలను బడిలో చేర్పించడంతోపాటు అన్ని యజమాన్యంలోని విద్యార్థి, విద్యార్థినీయుల వివరాలను స్టూడెంట్ ఇన్ఫర్మేషన్ ఫోర్ట్ లో చేసేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. ఇప్పటికే గ్రామ వాలంటీర్లు చేసిన సర్వే ప్రకారం మండలంలో 10 72 మంది విద్యార్థులు అప్డేట్ కావలసి ఉందని గ్రాస్ ఎన్రోల్మెంట్ రిషియో ప్రారంభించి బుధవారం నాటికి 100 రోజులు పూర్తయిన సందర్భంగా విద్యార్థుల పేర్లను అప్లోడ్ ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది. పాఠశాలలో చేరిన విద్యార్థిని విద్యార్థినీయుల పేర్లను అప్లోడ్ చేయకపోతే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎంపీడీవో కొండయ్య, పంచాయితీ కార్యదర్శులు, మండల అధికారులు ఇతరులు పాల్గొన్నారు

మహిళా కమిటి ఎన్నికపై సన్నాహాలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : దేవాలయాల్లో నిత్యం పూజ కార్యక్రమాల్లో నిమగ్నమవుతున్న జంగమ కులస్తుల హక్కుల సాధన కోసం జంగమ కుల మహిళా కమిటీని ఎన్నుకునేందుకు సన్నాహాలు చేపట్టినట్లు జంగమ కుల అల్లురిమఠం మహర్షి గిరిజా వాణి బుధ వారం ఒక ప్రకటన ద్వారా విశాలాంధ్ర పత్రికకు తెలియజేశారు. సెప్టెంబర్ 10వ తేదీన పట్టణంలోని శ్రీ పేట వీరభద్ర స్వామి దేవాలయంలో జంగమ మహిళల సమావేశాన్ని ఏర్పాటు చేసుకునేందుకు పూనుకున్నట్లు చెప్పుకొచ్చారు. శ్రీ పేట వీరభద్ర స్వామి దేవాలయం నందు ఉదయం గం,,9లకు చేరుకుని ముందుగా వినాయక స్వామికి,శ్రీ వీరభద్రేశ్వరుడికి పంచామృతాభిషేకం చేపట్టి అనంతరం సమావేశాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ సమావేశానికి జంగమ కుల మహిళలందరూ పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. జంగమ కులస్తుల ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళల వంతుగా ప్రభుత్వాలకు వినిపించే విధంగా ఉద్యమాలు చేపట్టాల్సినఅవసరం ఎంతైనా ఉందన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

విశాలాంధ్ర- కర్నూల్ సిటీ : విద్యుత్ వినియోగదారులు డయల్ యువర్ విద్యుత్ ఎస్ ఈ కార్యక్రమం ద్వారా తమ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని ఎస్ఈ ఎం ఉమాపతి తెలిపారు. బుధవారం విద్యుత్ భవన్ లో ఆయన డయల్ యువర్ విద్యుత్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వివిధ రకాల విద్యుత్ సమస్యలను వినియోగదారులు తమ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రధానంగా లైన్లు, పోల్స్, డిటిఆర్, బిల్లింగ్, వ్యవసాయ సర్వీసుకు సంబంధించిన సమస్యలు, విద్యుత్ సరఫరా లో అంతరాయంతో పాటు ఇతర సమస్యలు ఉన్నట్లు తెలిపారు. వీటన్నిటిని తమ సిబ్బంది సత్వరమే పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని ఆయన వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణ శివార్లలో ఉన్న శోభ ఘాట్ సమీపంలో 44వ జాతీయ రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళ్తే సడన్ గా హైవే పైకి వచ్చిన ఓ లారీని హైదరాబాద్ నుండి కడపకు వెళ్తున్న ఆల్విన్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆల్విన్ డ్రైవర్ పెద్ద అంకాలు అక్కడిక్కడే మృతి చెందాడు. మరో డ్రైవర్ రమేష్‌కు గాయాలు అయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న ఎస్ఐ వెంకటరెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. గాయాలైన రమేష్ ను అలాగే మరి కొంతమందిని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే: బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా పలువురు గాయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను కోరారు.

వేదవతి ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర - ఆలూరు : ఆలూరు నియోజకవర్గ సస్యశ్యామలానికై వేదావతి ప్రాజెక్టు నిర్మాణం పనులను త్వరగా పూర్తిచేసి రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని మండల కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పాల్గొని మాట్లాడుతూ జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గం నిత్యం కరువు కాటకాలకు నిలియంగా మారిందన్నారు. వేదవతి ప్రాజెక్టును 8 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించి, నియోజకవర్గ పరిధిలోనే అన్ని గ్రామాలకు సాగు, త్రాగు నీరు అందించాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా కాలువలు, పైప్ లైన్ పనులు కింద భూములు కోల్పోయిన రైతాంగానికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మార్కెట్ కు అదనంగా 5 రెట్లు కలిపి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా వేదావతి ప్రాజెక్టు సమగ్ర అభివృద్ధి గురించి సమావేశంలో కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ఆగస్టు 3వ తేదీన ధర్నా కార్యక్రమాలు, ఆగస్టు 9,10 వ తేదీలలో 48 గంటల నిరాహార దీక్షలు, ఆగస్టు 17,18,19 తేదీలలో కలిసొచ్చే అన్ని రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి పలు తీర్మానాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ఆగస్టు 16వ తేదీన విశాఖ నగరంలో ప్రారంభమై సీపీఐ బస్సు యాత్ర ఆగస్టు 31వ తేదీన ఆలూరు పట్టణానికి చేరుకుంటుందన్నారు. ఈ బస్సు యాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, విరుపాక్షి, జిల్లా సమితి సభ్యులు భూపేష్, దేవనకొండ, హొలగుంద మండలాల కార్యదర్శులు నరసారావు, మారెప్ప, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు శివ, వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి రంగన్న, రంగడు, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు బ్రహ్మయ్య, అంజినయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి రంగన్న, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నాటు బాంబుల లభ్యంతో ఉలిక్కిపడ్డ జిల్లా వాసులు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నందికొట్కూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అనుచరుడు బోయ మధు ఇంటిలో 21నాటు బాంబులు లభ్యం కావడంతో జిల్లా ప్రజలు ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. ముచ్చుమర్రి గ్రామంలోని మధు ఇంటిపై ఉన్న నీళ్ళట్యాంక్‌లు బాంబు లు లభ్యం కావడంపై అనుమానాలకు తావిస్తుంది. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో జిల్లాలో ఒకప్పటి ఫ్యాక్షన్ గ్రామమైన ముచ్చుమర్రిలో బాంబులు లభ్యం కావడం జిల్లా ప్రజలు ఒకసారి ఉలిక్కిపడ్డారు. చాలా రోజుల తరువాత జిల్లాలో బాంబులు లభ్యం కావడంతో పాటు రాయలసీమలో ఫ్యాక్షన్ చల్లబడుతుందనుకునే సమయంలో ఇలా బాంబులు లభ్యం కావడం మరలా ఫ్యాక్షన్ కోరలు పడగ విప్పే పరిస్థితులు కనిసిస్తున్నాయి. దీనికి తోడు ఈ సారి ఎన్నికలు పోటాపోటీన జరిగే అవకా శాలు ఉన్నాయి. ఇటు అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీలు ఎలాగైనా నియోజకవర్గంలో పట్టు సాధించాలనే లక్ష్యంతో ఉన్నారు. ఇరు పార్టీలు అన్నిటికీ సిద్ధం - గెలుపే లక్ష్యం అన్నచం దంగా టీడీపీ - వైసీపీలు కత్తులకు పదును పెడుతున్నా నేపథ్యంలో బాంబుల ఘటన వెలుగుచూడటం జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆర్థర్, శాప్‌చైర్మెన్ సిద్దారరెడ్డిల మధ్య ఉన్న నెలకొన్న విభేదాలు, తరచు ఇరువర్గాల మధ్య ఆదిపత్య పోరు వైసీపీ నాయకుల మధ్య అంతర్గత విభేదాలు నడుస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో బాంబులు ఎక్కడ నుండి వచ్చాయి. అక్కడ ఎందుకు ఉన్నాయి, ఎవరి కోసం బాంబులు దాచారు, ఎందుకు తీసుకువచ్చారు. అన్న ప్రశ్నలు వెలువెత్తుతున్నాయి. ఇది పోలీసులకు సవాల్‌గా మారింది. ఈవిషయంపై ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాస రావును వివరణ కోరగా నీళ్ళ ట్యాంక్‌లో బాంబులు లభ్యమైనాయని దీనిపై కేసు నమోదు చేశా మన్నారు. బాంబులు ఎక్కడి నుండి వచ్చాయో విచారణ చేస్తున్నామన్నారు.

తెదేపాతోనే యువతకు భవిష్యత్తు

విశాలాంధ్ర- పత్తికొండ : తెలుగుదేశం పార్టీతోనే యువతకు మంచి భవిష్యత్తు లభిస్తుందని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి కేఈ శ్యాంబాబు తెలిపారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు యువత మండల అధ్యక్షులుగా పట్టణానికి చెందిన మారినేని శ్రీకాంత్ ను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ వైసీపీ నాలుగు సంవత్సరాల పాలన కాలంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఇంటికి సాగనంపేందుకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రామానాయుడు, మనోహర్ చౌదరి, ప్రకాష్, రాము తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రెడ్ అలెర్ట్ ప్రకటన

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాను రెడ్ అలెర్ట్ గా ప్రకటించడం జరిగిందని,ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం వర్షాల నేపథ్యంలో ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిష నర్లతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో శిథిలమైన భవనాలు ఉన్న చోట ప్రజలను బయటకు తీసుకొని రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. వీలైనంత వరకు ప్రజలు బయటికి రాకుండా ఇళ్లల్లోనే ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా నదీ పరీవాహక ప్రాంతాలు, చెరువులు ఉన్న ప్రాంతాల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, వర్షపాత నమోదు శాతం ఎక్కువైనా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఎప్పటికప్పుడు సమాచారాన్ని తన దృష్టికి తీసుకొని రావాలని కర్నూలు, పత్తికొండ ఆర్డీవో లను, ఆదోని సబ్ కలెక్టర్ ను, మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని టెలికాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

రోగులకు నూతన స్వచ్ఛ, సప్తవర్ణ దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో నూతన స్వచ్ఛ సప్తవర్ణ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ' ప్రభుత్వ లక్ష్యం - అందరికి ఆరోగ్యం ' అనే లక్ష్యంతో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని అన్ని విభాగాలకు ఈ సప్తవర్ణ దుప్పట్లను పంపిణీ చేయనున్నట్లు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఆసుపత్రిలో నూతనంగా వచ్చిన దుప్పట్లను ప్రతిరోజు ప్రతి కలర్ ను గుర్తుపెట్టుకుని ప్రతి దినము ఒక కలర్ దుప్పట్లను ఏడు రోజులు ఏడు కలర్ల దుప్పట్లు రోగులు విని యోగించాలని ఆసుపత్రి సిబ్బందికి తెలియజేశారు. ఆసుపత్రుల పరిశుభ్రత, మరియు రోగుల ఆరోగ్య భద్రతే ధ్యేయం, స్వాస్థ్య వైద్యశాలలు పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలియజేశారు. ఆసుపత్రిలో ప్రతి కలర్ గల 2500 దుప్పట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పలు విభాగాలలో ఏడు రోజులు ఏడు కలర్ల దుప్పట్లను ప్రతిరోజు మారుస్తూ ఉండాలని హాస్పిటల్ సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా.ప్రభాకర్ రెడ్డి, సిఎస్ఆర్ఎమ్ఓ డా.వెంకటేశ్వరరావు, ఆసుపత్రి పరిపాలన విభాగపు అధికారులు డా.కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జి1వెంకట తులసమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ జి2 నాగమణి, లియో టెక్ ప్రాసెస్ సూపర్వైజర్ ప్రసాద్ రావు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో వాల్మీకుల ప్రస్తావనపై హర్షం

విశాలాంధ్ర-దేవనకొండ : పార్లమెంట్‌లో వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి వాల్మీకులను ఎస్టీ జాబితలో చేర్చాలంటూ మాట్లాడటంపై వాల్మీకి రాష్ట్ర నాయకులు కప్పట్రాళ్ళ.మల్లికార్జున హర్షం వ్యక్తం చేశారు. వారం క్రితం రాష్ట్ర నేతల బృందం డిల్లీ వెళ్లి వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్ అంశంపై పార్లమెంట్‌లో మాట్లాడవలసిందిగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, రాజంపేట ఎమ్పీ మిథున్‌రెడ్డి కలిసి విన్నవించడంతో పార్లమెంట్ లో బిల్లు ఆమోదించాలంటూ వాల్మీకి బోయల పక్షాన మాట్లాడినందుకు వారికి వాల్మీకి బోయల తరపున కృతజ్ఞతలు తెలిపారు.వాల్మీకి నాయకులు రవికుమార్, మహాలింగడు, మునిస్వామి, ఎర్రమల, తిప్పన్న, లింగన్న, రాజశేఖర్ ఉన్నారు.

మెకానికల్ ఇంజనీరింగ్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - డోన్ రూరల్ : మెకానికులకు మంచి రోజులు వచ్చాయని ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ సప్త శైల రాజేష్, కౌన్సిలర్లు దినేష్ గౌడ్ ,నాగేం ద్ర మూర్తి,డాక్టర్ వాసుదేవా ఆచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజశేరరెడ్డి మాట్లాడుతూ ఆటోనగర్ మెకానికల్ ఇంజినీరింగ్ వర్కర్స్ అసోసియేషన్ రిజిష్టర్ నంబర్ వచ్చినా శుభ సందర్భముగా నూతన ఆఫీసు కార్యాల యం మంత్రి బుగ్గన చొరవ తీసుకుని మెకానిక్ ల కోసం ఏర్పాటు చేయాలని కోరారని తెలిపారు.అసోసియేషన్ సహాయక కార్యదర్శులుగ ఇమాములు, పెయింటర్ బాబు, సెట్ బై, జీవన్, షేక్షా సమక్షంలో అసోసియేషన్ కమిటీ ప్రెసిడెంట్ గా హుస్సేన్ ను ఎన్నుకోవడం, కమిటీ సభ్యులు పరుశురాముడు, రామకృష్ణ, వెంకటేష్, లింగము, గౌస్,నాయుడు, రఫీ, ఇస్మాయిల్, శివ ప్రసాద్, ఫీరా, ఖాదర్, సుభన్ ఎన్నుకున్నారని అన్నారు.సహాయక కార్మిక అధికారి నీలిమ సంధ్య మాట్లాడుతూ కార్మికులు అందరూ లేబర్ కార్డు చేయించుకోవాలని అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే రెండు లక్షల రూపాయలు బీమా వస్తుందని తెలిపారు. వర్కర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సాగిన మండల సమావేశం

విశాలాంధ్ర - వెలుగోడు : వర్షం వల్ల మండల ప్రజా పరిషత్ సమావేశంనకు ప్రజా ప్రతినిధులు అందరూ హాజరు కాలేదు.దీంతో ఎంపీపీ లాలం రమేష్ అధ్యక్షత న జరిగిన సమావేశం మొక్కుబడిగా సాగింది.ఎంపీపీ మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందు వల్ల గ్రామాల్లో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టి వ్యాధులు ప్రబలకుండా సర్పంచ్ లు చర్యలు తీసుకోవాలని , బోయరేవుల శ్మశాన వాటికకు రహదారి ఏర్పాటు చేయాలని ఎన్నో సార్లు చెప్పిన అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. వైస్ ఎంపీపీ శంకర్ నాయక్ మాట్లాడుతూ సచివాలయాల వారిగా స్వీపర్లను కూడా విభజించాలని, అడవిలో 30 ఏళ్లుగా గిరిజనులు ఆవులు మేపుకుంటున్నారని , ఇపుడు ఆవులు మేపుటకు వీల్లేదని అటవీ అధికారులు అడ్డుకోవడం సరికాదని , అనుమతి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిటిసి చాంద్ బాషా మాట్లాడుతూ అన్ని సచివాలయల్లో స్వీపర్లు శుభ్రం చేయాలని కోరారు.ఎంపిడిఓ అమానుల్లా , వ్యవసాయ అధికారి పవన్‌కుమార్,హౌసింగ్ ఏ.ఇ.శ్రీనివాసులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

106 చెరువులు హంద్రీనీవా నీటితో నింపాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఉమ్మడి కర్నూలు జిల్లాలో హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా 106 చెరువులను వెంటనే నింపాలని ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం ఒక ప్రకటనలో బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలో మొదటి విడతగా 68 చెరువులు,రెండో విడతగా 38 చెరువులు నింపవచ్చు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రకటనల మీద ప్రకటనలు తప్పా చెరువులకు నీళ్లు ఇవ్వడం లేదన్నారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గత నాలుగు సంవత్సరాలుగా ఈ చెరువులు నింపుతామని చెప్పటమే కానీ వంట పొలాలకు నీళ్లు ఇవ్వలేదన్నారు. దీనికొరకు కేవలం 224 కోట్లు మాత్రమే డబ్బులు ఖర్చవుతాయన్నారు. ఈ చెరువుల ద్వారా వెల్దుర్తి మండలంలో 13 చెరువులు, కిష్టగిరి మండలంలో 4 చెరువులు, డోన్ మండలంలో 10చెరువులు, ఆలూరు మండలం 2చెరువులు, దేవనకొండ మండలం 2 చెరువులు, పత్తికొండ మండలం 3 చెరువులు, మద్దికెర మండలం 2 చెరువులు, తుగ్గలి మండలం 13 చెరువులు,ప్యాపిలి మండలం 18 చెరువులు ఈ విధంగా చెరువులను నింపవచ్చు. కానీ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య ధోరణి వలన ఈ పనులు ముందుకు సాగడం లేదన్నారు. ఉమ్మడి జిల్లాలో 14 మండలాల్లో 10 వేల ఎకరాలకు నీరు మరియు మరొక 10 వేల ఎకరాలకు, చెరువులకు వెనుక భాగం నుండి లిఫ్ట్ చేసుకొని రైతులు వాడుకోవచ్చన్నారు. భూగర్భ జలాలు పెరుగుతాయి.పశువులకు త్రాగడానికి నీళ్లు సౌకర్యంగా ఉంటాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి ఈ విషయంలో పదేపదే రైతులను మోసం చేసే ప్రకటనలు ఇస్తున్నారు. కానీ పంట పొలాలకు నీళ్లు ఇవ్వడం లేదన్నారు.తక్షణమే ఈ 106 చెరువులు నింపాలని,లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలియజేశారు.

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - ఆదోని : మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారనికి పాల్పడి మహిళలను నగ్నంగా ఊరేగించిన నిందితులను కఠినంగా శిక్షించాలని పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మణి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అఖండ, పి వై ఎల్ యువజన సంఘం నాయకులు రసూల్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి మహిళలను నగ్న ప్రదర్శన చేసి అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలనీ డిమాండ్ చేశారు.కుకీ తెగకు చెందిన ఆదివాసి మహిళలను ఇద్దరినీ నగ్నంగా ఊరేగించి, సాముహిక అత్యాచారం చేసి, హత్య చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని మండిపడ్డారు. బిజెపి పరిపాలిస్తున్న రాష్ట్రంలో గిరిజన ఆదివాసీల్లో మైనారిటీలపై అనేక దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. మణిపూర్ రాష్ట్ర జనాభాలో 54 శాతానికి పైగా ఉన్న మైతి కులస్తులకు కుక్కి, నాగ గిరిజన తెగల మధ్య బిజెపి తన రాజకీయ లబ్ధి కోసం చిచ్చు పెట్టిందని ఆరోపించారు. గిరిజన చట్టాలను అతిక్రమించి మైత్రి లను గిరిజనులుగా మార్చడానికి ఒడిగట్టిందనీ, ఆదివాసీలను అడవుల నుండి దూరం చేసే కుట్రలు చేస్తుందని విమర్శించారు.పి ఓ డబ్లు మండల నాయకు రాలు మహాదేవమ్మా, ఏ.ఐ.కేఎం.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకప్ప, పీడిఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున,మండల నాయకులుపవన్,సునీల్, మహేష్, గర్జప్ప,చెన్ను,వీరేష్,నగేష్,నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకులు మోటా నాగన్న మృతి

విశాలాంధ్ర - నంద్యాల : సీపీఐ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు మోటా రాముడు తండ్రి మోటా నాగన్న బుధవారం తుది శ్వాస విడవడం జరిగిందని, ఆయన మృతి పట్ల సిపిఐ నంద్యాల జిల్లా సమితి సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్ లు తెలిపారు.

19వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 19వ వార్డు 47వ సచివాలయ పరిధిలో వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ బి.వై. రామయ్య, నంద్యాల జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిలు బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలి రోజు జోరువాన కురుస్తున్న కూడా ప్రతి ఇంటికి వెళ్లి బుక్ లెట్ అందజేసి, వారు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వైయస్ జగన్ అమలు చేస్తున్న నవరత్నాలతో ఆయనకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందన్నారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షలు విడుదల చేస్తే, కల్లూరు అర్బన్ కి మాత్రం అదనం 3 కోట్లు మంజూరు చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ గాజుల శ్వేతరెడ్డి, కార్పొరేటర్లు నాగలక్ష్మి రెడ్డి, లక్ష్మికాంత రెడ్డి, నారయణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సాన శ్రీనువాసులు, అయిషా సిద్దిఖా, విక్రమసింహా రెడ్డి, అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఏఈ జనార్ధన్, పాల్గొన్నారు.